17 వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
14 ఆదివారం, జులై 2024 పేజీలు: 08

# తక్కువ ధరలకే పత్తి విక్రయాలు



రాజుపాళెం, మేజర్‌న్యూస్: ఈ ప్రాంతంలోనే పండించే పత్తి తెల్ల బంగారంగా పేరుగాంచింది. సకాలంలో వర్షాలు కురవక పెరిగిపోతున్న పెట్టుబడులతో ఏటేటా ఈ పంట సాగు తగ్గిపోతూ వస్తోంది గత ఏడాది వర్షాలు లేక సాగైనా పత్తి పంటలో అనుకున్న మేర దిగుబడులు సాధించలేక పోయారు. ఎక్కువగా ఈ పంట సాగుకు నీటి తడులను అందించి పంట సాగుకు ఎక్కువ వ్యయం చేయాల్సి వచ్చింది.

మిగతా 2 లో

# కడప జిల్లా నూతన ఎస్పీగా హర్షవర్ధన్‌రాజు



కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో నూతన ఎస్పీగా హర్షవర్ధన్‌రాజును నియమించారు. గతంలో ఈయన అన్నమయ్య, తిరుపతి జిల్లాల ఎస్పీగా పని చేశారు. అక్కడ విధులు సక్రమంగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. ప్రస్తుతం ఈయన బదిలీపై కడప జిల్లాకు వచ్చారు.

# అన్నమయ్య జిల్లా ఎస్పీగా విద్యాసాగర్ నాయుడు



రాయచోటి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా ఎస్పీగా విద్యాసాగర్ నాయుడును రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన గతంలో విశాఖ డిసిపీ, గ్రే హౌండ్స్ కమాండర్ గా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ప్రస్తుత ఎస్పి కృష్ణారావు కోనసీమ జిల్లాకు బదిలీ అయ్యారు. గత ఏడాది అన్నమయ్య జిల్లా ఎస్పీగా కృష్ణారావు బాధితులు చేపట్టారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎస్పీ కృష్ణారావు కృషి చేశారు.




### ఐదేళ్లు కష్టాన్ని కూడా గుర్తించరా..
### పెత్తనం కోసం కార్యకర్తలకు పనులు చేయొద్దు అంటే ఎలా..?
### నాయకులతో పని లేకుండా పార్టీకి పనిచేసిన వాళ్ళ సంగతి ఏంటి..?
### రాజంపేట నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల వింత పరిస్థితి..!

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: ఉరిమురిమి మంగళం మీద పడ్డట్టు నాయకుల పెత్తనం కోసం ఫలానా కార్యకర్తలకు పనులు చేయొద్దంటూ అధికారులకు కొందరు టిడిపి నాయకులు సూచించడం రాజంపేట నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. గెలుపాటములతో సంబంధం లేకుండా గడచిన ఐదేళ్లలో కష్టనష్టాలు ఓర్చి తమ పార్టీ అధికారంలోకి వస్తే తమకు ఎంతో కొంత మంచి జరుగుతుందని, పార్టీ ఏ నాయకుడిని పంపించిన ఆ నాయకుడికి పని చేయడం, పార్టీ ఆదేశాలు పాటిస్తూ ఎల్లవేళలా పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన తెలుగు తమ్ముళ్లకు రాజంపేట నియోజకవర్గంలో వింత పరిస్థితి ఎదురవుతుంది. రాజంపేట నియోజకవర్గంలో పెత్తనం నాదంటే నాదంటూ కొందరు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తున్నారు. పార్టీ ఆదేశాల ప్రకారమే నడుచుకునే టిడిపి కార్యకర్తలకు ఈ వ్యవహారం మింగుడు పడటం లేదు. దీనికి తోడు కొందరు టిడిపి నాయకులు ఫలానా నాయకుని అనుచరులైతే పనులు చేయొద్దని, తాము చెప్పినట్లే వినాలని, ఆమె ఇక్కడ సుప్రీం అని అధికారులకు సూచించడం, కొందరు అధికారులు ఎటువంటి ఆదేశాలు లేకపోయినా, అసలు అధికారులు ఆదేశించి అధికారం సదరు నాయకులకు లేకపోయినా తలూపి చిత్తశుద్ధితో పనిచేసిన కార్యకర్తలను ఆఫీసుల చుట్టూ తిప్పించుకుంటున్నారు. ఇంతకీ సదరు టిడిపి నాయకులు పనిచేయొద్దు అని చెప్పిన కార్యకర్తలు ఎవరు అనుకుంటున్నారా ఎవరో కాదండోయ్ సాక్షాత్తు ఏ నాయకులైతే ఏ పార్టీలో అయితే కొనసాగుతున్నారు అదే పార్టీకి చెందిన కార్యకర్తలు. మరి ఆ పార్టీ ఏది అనుకుంటున్నారా అదేనండి బంపర్ మెజార్టీతో రాష్ట్రమంతా సుడిగాలి విజయం సాధించినా రాజంపేటలో మాత్రం చతికిల పడ్డ తెలుగుదేశం పార్టీ. గెలుపు అవకాశాలు ఉన్న చేజేతుల విజయాన్ని దూరం చేసుకుని ఇప్పుడు ఓటమికి కారణం ఎవరు అని ఆలోచిస్తూ, కొందరి కార్యకర్తలకు పనులు చేయొద్దని ఆదేశాలు జారీ చేశారని వార్తలు గుప్పుమనడంతో పలువురు కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కష్టపడ్డా టిడిపి కార్యకర్తల కంటే ఐదేళ్లు టిడిపికి చుక్కలు చూపించిన వైసీపీ కార్యకర్తలకే కొందరు టిడిపి నాయకులు కొమ్ముకాస్తున్నారు అని, అందుకే టిడిపి కార్యకర్తలకు పని చేయకుండా వైసిపి వారికి వత్తాసు పలుకుతున్నారని పలువురు ఆగ్రహం 4లో

# సమస్యల పరిష్కారమే టీడీపీ ధ్యేయం

### ఎమ్మెల్యే మాధవిరెడ్డి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్ : ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవిరెడ్డిలు పేర్కొన్నారు. శనివారం నగరంలోని ద్వారకానగర్‌లో ఎమ్మెల్యే నివాసంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని, నగర ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను తప్ప కుండా పరిష్కరిస్తామని చెప్పారు. నగరంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం అందించే సూపర్ సిక్స్ పథకాలను అర్హులందరికీ ప్రతి ఒక్కరికీ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కర్నాటి అమరనాథరెడ్డి, టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

### అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అడుగులు
### జిల్లా టిడిపి మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా..



కమలాపురం మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని కమలాపురం నగర పంచాయతీలో అభివృద్దే లక్ష్యంగా ప్రజలతో కలిసి కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకోవడం అభినందనీయమని కడప పార్లమెంట్ టిడిపి ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ ఖాదర్బాషా అన్నారు, కమలాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఖాదర్బాషా మాట్లాడుతూ శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి నగర పంచాయతీ పరిధిలో పర్యటించి ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను తెలుసుకునేందుకు శుక్రవారం ప్రజల వద్దకు రావడం అభినందనీయమన్నారు, నగర పంచాయతీలో అస్థవ్యస్థనంగా వున్న డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారన్నారు, అక్కడే అధికారులతో డ్రైనేజీ వ్యవస్థలో ఉన్న 7లో

# మిగులు భూములను పంచాలి




రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉన్న మిగులు భూములను పంచాలని బికేయంయు నాయకులు శంకరయ్య అధ్యక్షులు పండుగలు మణి తోపు కృష్ణ అన్నారు. స్థానిక సిపిఐ కార్యాల యంలో నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి చిట్వేల్ రోడ్డు వెడల్పు, ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు వెడల్పు చేయాలని డ్రైనేజీ కాలవలను తదితర వాటిని అభివృద్ధి చేయాలని, వాగేటి కోన, గొట్టి మానుకోన సాగిరేవు కోన, బండరేవు కోన తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో బడా నాయకులు దోచుకున్న భూములను తక్షణమే రెవెన్యూ అధికారులు చొరవ చూపి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై దశలవారీగా ఆందోళన చేపడుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ బి.కె నాయకులు ప్రసాద్ నాలుగు మండలాల కార్మిక సంఘం, కార్యదర్శులు అధ్యక్షులు ప్రసాద్, అజనాభి శివ కృష్ణ, జయరామయ్య చంద్రమ్మ, నిర్మల, చాముండేశ్వరి పాల్గొన్నారు.

# అడ్డు అదుపులేని డ్రైవింగ్

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వేకోడూరు పట్టణంలో ఆటో డ్రైవర్ల ఆగడాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వందలాది ఆటోలు ఉన్న ఒకరికి కూడా లైసెన్సులు లేకుండా ఇష్టానుసారంగా వాహనాలను నడుపుతున్నారని వారి ఆగడాలను అదుపు చేయాలని పోలీసు లను పట్టణ ప్రజలు కోరుతున్నారు. పూర్తిస్థాయిలో డ్రైవర్లు కొంత మంది మద్యం మత్తులోనే వాహనాలు నడిపి పలు ప్రమాదాలకు గురవు తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలో ఉన్న ఆటో డ్రైవర్లు పూర్తి స్థాయి లో పోలీస్ నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా వాహనా లను విచ్చలవిడిగా నడుపుతున్నారని దీనిపై స్థానిక పోలీసులు నిఘా ఉంచి వారి ఆగడాలను అరికట్టాలని కోరుతున్నారు. రాత్రి సమయాల్లో ఆటో డ్రైవర్లు తమకు అనుకూలమైన కొంతమందికి ఆటోలు ఇచ్చి గ్రామీణ ప్రాంతాలలో పలు రకాల అసాంఘిక కార్యక్రమాలకు కూడా చేయూత నిస్తున్నారని పట్టణంలో జోరుగా ప్రచారం సాగుతుంది. ముఖ్యంగా పోలీసుల ఆంక్షలు ఎక్కడ ఆటో డ్రైవర్లు పాటించకుండా విచ్చలవిడిగా ఆటో లను నడుపుతున్నా రని వీరందరినీ కౌన్సిలిం గ్ ఇచ్చి లైసెన్స్ లను మంజూరు చేయించి లైసెన్స్ లో ఉన్నవారే ఆటోలను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# తల్లికి వందనం పథకం ప్రతి విద్యార్థికి వర్తింప చేయాలి

## ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ తల్లికి వందనం పథకం ద్వారా కుటుం బంలో ఉన్న ప్రతి విద్యార్థికి రూ.15000 ఇవ్వాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి టిడిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు టిడిపి అన్ని ఉచితం అని చెప్పి అధికారం లోకి వచ్చాక మేము ఇచ్చిందే ఉచితం అన్న ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం తగదని ఎమ్మెల్సీ విమర్శించారు. అధికారం లోకి రాక ముందు ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం ఇస్తారని చెప్పి ఆ పథకానికి పంగనామం పెట్టారని తీవ్ర స్థాయిలో ఆయన ధ్వజమెత్తారు. టిడిపి ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ లో ఉచిత ఇసుక, తల్లికి వందనం, వాలంటరీ వ్యవస్థ మొదలైన వాటిని మంగళం పాడారని ఎద్దేవా చేశారు. జగన్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసాడు అని చెప్పిన టిడిపి అధికారంలోకి వచ్చిన నెలలోపే వేలకోట్ల రూపాయలను అప్పు తీసుకురావడాన్ని చూస్తుంటే వారి విజ్ఞతకే వదిలే స్తున్నామన్నారు. ఎన్నికల ముందు మీరు ఏ హామీలు ఇచ్చారో వాటిలో కోతలు లేకుండా, జిమ్మిక్కులు చేయకుండా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రమాదాలకు నిలయం అన్నమయ్య ఉద్యానవనం



రాజంపేట. మేజర్ న్యూస్. రాజంపేట మండలం తాళ్లపాక ముఖ ద్వారం వద్ద టీటీడీ వారు ఏర్పాటుచేసిన అన్నమయ్య ఉద్యానవనం ప్రమాదాలకు నిలయంగా మారిందని భక్తులు వాపో తున్నారు. మోటార్ వద్ద ఎలక్ట్రికల్ బోర్డు కు పిచ్చి తీగలు అల్లుకుపోవడంతో పార్కులో స్తంభాలకు అక్కడక్కడ విద్యుత్ షాక్ వస్తుందని అంటున్నారు. సిమెంట్ రహదారిపై ప్రమాదకరంగా విద్యుత్ తీగలను ఏర్పాటు చేశారని తెలిపారు. అధికారులు పరిశీలించి భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలంటున్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యత : ఎమ్మెల్యే



మదనపల్లె,మేజర్ న్యూస్ : మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యతనిస్తున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. శనివారం అంకిశెట్టి పల్లి పంచాయతీ,సురభి కాలనీ నందు పంచాయతీ ఇంచార్జ్,టిడిపి సీనియర్ నాయకులు జంగాల వెంకటరమణ ఆధ్వర్యంలో రూ. 2.50 లక్షల అంచనాతో కాలువ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమాని కి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా జంగాల వెంకటరమణ షాజహాన్ బాషాకు పూలమాలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. మురుగునీటి కాలువల నిర్మాణం, తాగునీటి ట్యాంకర్ల నిర్మాణం,పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయడం జరిగిందన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. అనంతరం జంగాల వెంకటరమణ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా అని కొనియాడారు. ఆయన సారథ్యంలో నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సహకారంతో అంకిశెట్టిపల్లి పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో రైస్‌మిల్ శశి, జీసీబీ మధుసూదన్ రెడ్డి, నాగూర్‌వలి, షంషీర్, జీసిబి వేణు, శీనా నాయక్, పెంచుపాడు స్వామి, బీడం గురునాథ్‌యాదవ్, జివి నాయుడు, పూలకుంట్ల హరిబాబు, బాలు పాల్గొన్నారు.

# మొహరం పండుగను సోదర భావంతో జరుపు కోవాలి : సిఐ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలంలోని పలు గ్రామాలలో మొహరం పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హిందూ, ముస్లిం సోదరులు కలిసిమెలిసి సోదర భావంతో జరుపుకోవాలని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, ఎస్సై తిమోతి తెలిపారు. పోరుమామిళ్ల పట్టణంలోని మెయిన్ బజార్, ఉద్దీకట్ట వీధి ముస్లిం కోట వీధులకు సంబంధించిన ముస్లిం కమిటీ సభ్యులతో చర్చించి, ఎలాంటి సంఘటనలు జరగకుండా పండుగను శాంతియుతంగా, భక్తిశ్రద్ధ లతో జరుపు కోవాలని సిఐ తెలిపారు. ఈనెల 17వ తేదీ చివరి రోజున జరిగే పీర్ల పండుగ సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నా రు. అల్లర్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బుడగ జంగం హక్కులను పరిరక్షించండి

## అధ్యక్షుడు పెద్దజమ్మయ్య



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : బుడగ జంగం హక్కులను పరిరక్షించాలని బేడ బుడగజంగం హక్కుల పోరాటసమితి కడప జిల్లా అధ్యక్షుడు యమ్.పెద్ద జమ్మయ్య కోరారు. శనివారం ఆయన ఈ విషయమై ప్రొద్దుటూరు కు విచ్చేసిన అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ నాయుడుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3లక్షల మంది జనాభా కలిగి బుర్రకథలు చెప్పుకుని జీవనం సాగిస్తూ కాల క్రమేణా తమ కళ(బుర్రకథ)కు ఆదరణ తగ్గిపోవడంతో చిరు వ్యాపారాలు చేసుకుంటూ పొట్ట చేత పట్టుకుని పలుప్రాంతాలకు వెళుతూ సంచార జాతులుగా బ్రతుకు లీడుస్తున్న మాకు కులధృవీకరణ, సంక్షేమ పథకాలు, తగినంత గుర్తింపు కావాలని, జెసి.శర్మ నివేదిక ఆమోదం తెలిపేలా బుడగ జంగాలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. తక్షణమే స్పందించిన ఆయన రానున్న పార్లమెంటు సమావేశాల్లో మీయొక్క వాణి వినిపిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బేడ బుడగజంగం హక్కుల పోరాటసమితి కడప జిల్లా కోశాధికారి అగస్య వెంకటేష్, యమ్.బాలచెన్నయ్య, యమ్. మల్లికార్జున, సిజె సమర, తెలుగు దేశం నాయకులు సుధాకర రెడ్డి, ఋషిచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

### జీపిఎస్ రాజపత్రాన్ని ఉపసంహరించుకోవాలని

# యూటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన



వేంపల్లె మేజర్ న్యూస్: 2023, అక్టోబర్ 20వ తేదీ నుండి ప్రభుత్వ ఉపాధ్యాయులకు జీపిఎస్ పెన్షన్ విధానాన్ని అమలు పరుస్తూ.. ప్రభుత్వం విడుదల చేసిన రాజపత్రాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణం ముందు యూటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వం విడుదల చేసిన రాజపత్రాన్ని వారు దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం జీపిఎస్ విధానాన్ని చట్టం చేసి గెజిట్ లో ఉంచిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం భరోసాలేని పెన్షన్ అమలుకు పూనుకోవడం మంచిది కాదన్నారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటిఎఫ్) తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే జీపిఎస్, సిపిఎస్ లను రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, లేకుంటే భవిష్యత్తులో పోరాట కార్యక్రమాలకు సిద్ధమవుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మెమో 57 ప్రకారం 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాతపెన్షన్ పునరుద్ధరిస్తూ.. ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎస్ జిల్లా కన్వీనర్ సి.సుదర్శన్, ఓబుల్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, రామ్మోహన్ పాల్గొన్నారు.

# బస్సును ఢీకొన్న బైక్.. వ్యక్తికి తీవ్ర గాయాలు

తొండూరు మేజర్ న్యూస్ తొండూరు మండలంలోని పులివెందుల – ముద్దనూరు రహదారిపై శనివారం ఆర్టీసీ బస్సును ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికుల కథనం మేరకు వివరాలున్నాయి. తొండూరు మండలం టి తుమ్మలపల్లె గ్రామానికి చెందిన బండి బాబుల్ రెడ్డి శనివారం ఉదయం స్వగ్రామానికి నుంచి అవసర నిమిత్తం తోండూరు వైపుగా వెళ్తున్న క్రమంలో ఇనగలూరు బ్రిడ్జి వద్దకు రాగానే ముద్దనూరు వైపు నుంచి పులివెందుల ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న క్రమంలోబస్సును గమనించక ద్విచక్ర వాహనం ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. ద్విచక్ర వాహనం మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. స్థానికులు 108 వాహనాన్ని సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రున్ని పులివెం దుల ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## డిజిటల్ అసిస్టెంట్లను జూనియర్ అసిస్టెంట్లుగా నియమించాలని వినతి



మదనపల్లె, మేజర్ న్యూస్ : నియోజకవర్గం పరిధిలో గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న డిజిటల్ సహాయక ఉద్యోగులు మదన పల్లె శాసన సభ్యులు యం.షాజహాన్ బాషాని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుకు ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా గ్రామ సచివాలయం డిజిటల్ సహాయకులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సాంకేతిక అర్హత కలిగిన డిజిటల్ సహాయకులను వివిధ ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్లుగా నియమించాలని వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఎమ్మెల్యే షాజహాన్ బాషా సానుకూలంగా స్పందిస్తూ టెక్నికల్ అసిస్టెం ట్ల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ సమస్యల పరిష్కరిస్తా మని హామీ ఇవ్వడంపై మదనపల్లె, రామసముద్రం నిమ్మనపల్లె మండలం డిజిటల్ సహాయకుల ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుతం ప్రజా సమస్యల పరిష్కారంలో టెక్నికల్ అసిస్టెంట్లు క్రియాశీలకపాత్ర పోషిస్తున్నారన్నారు.

## జిపిఎస్ అమలు పేరిట రాజపత్రం విడుదలను విరమించుకోవాలి

### ఎస్టియు రాష్ట్ర నాయకులు ఆర్.వి.రమణ డిమాండ్



మదనపల్లె,మేజర్ న్యూస్ : సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షగా ఉంటే, దానికి విరుద్ధంగా గత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తానని చెప్పిన పోరాటాలు ఫలితంగా తాత్కాలి కంగా జీవోను విడుదల చేయలేదని,ఇప్పుడు బ్యాక్ డేటుతో జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రాన్ని విడుదల చేయటం దుర్మార్గమని ఆర్.వి.రమణ ఎస్టియు రాష్ట్ర నాయకులు ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ 2023 అక్టోబర్ నుంచి సిపిఎస్ ఉద్యోగులందరినీ జిపిఎస్ లోకి తెస్తూ రాజపత్రాన్ని ఇప్పుడు విడుదల చేయటం అధికారులు ఉద్యోగ ఉపాధ్యాయులను మోసపుచ్చటమేనని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం ఈ రాజపత్రాన్ని రద్దు చేయాలని,తక్షణం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2017లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57ని తక్షణం అమలు చేసి 2003 డిఎస్సీ ద్వారా అపాయింట్ అయిన ఉపాధ్యాయులందరినీ తిరిగి పాత పెన్షన్ లోకి పునరుద్ధరించడానికి కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## వినికిడి యంత్రం వితరణ

### వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని అమ్మచెరువు మిట్ట వద్ద గల వెలుగు సంస్థ ఆవరణంలో వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి వృద్ధ బధిరుడైన యం.నారాయణ రెడ్డికి ఉచితంగా వినికిడి పరికరాలను అందజేయడం జరిగింది. శనివారం తంబళ్ల పల్లి నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జి అయిన జయచంద్రా రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా, కురబలకోట మండలం, కనసానవారిపల్లిలో నివాసముంటూ, వ్యవసాయ కుటుంబీకుడైన వృద్ధ బధిరుడైన యం.నారాయణ రెడ్డికి వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్‌రెడ్డి వినికిడి పరికరాలను ఉచితంగా అందజేయడం జరిగింది. యం.నారాయణ రెడ్డికి వినికిడి పరికరాలు పెట్టుకోవడంతో తనకి బాగా వినబడుతుండడంతో ఉదయ్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, సంతోషాన్ని వ్యక్తం చేశాడు.

## ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దు

### అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశం




మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ ఆటోస్టాండ్ వద్ద రోడ్డుపై వర్షపునీటి నిలువతో ప్రజలకు, వాహన వినియోగదారులకి ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశించారు. శనివారం ఆర్టీసీ బస్టాండ్ వెనుకల ఆటో స్టాండ్ దగ్గర వర్షపు నీరు రోడ్డుపైన నిలువడంతో ఎదురవుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి స్థానిక ప్రజలు, ఆటో యూనియన్ నాయకులు తీసుకురావడం జరిగింది. దీనిపై క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక పరిస్థితులను ఎమ్మెల్యే పరిశీలించడం జరిగింది. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వర్షపు నీరు రోడ్డుపైన నిల్వకుండా వెళ్లిపోయేలా కాలువ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజలకు,వాహన వినియోగదారులకు, ఆటో కార్మికులకి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అన్నమయ్య సర్కిల్ నుండి అనపగుట్టకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో లింక్‌రోడ్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీకి ఆర్థికసాయం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్: రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీకు వెన్నపూస అరవింద్ నాథ్ రెడ్డి రూ.56,116 లు ఆర్థిక సాయం చేశారు. ఆర్సిడిఎస్ ఆధ్వర్యంలో రెడ్ల ఘన చరిత్ర ను రాబోవు తరాలవారికి రెడ్డి జాతి వైభవాన్ని గురించి తెలుసు కొనుటకు వీలుగా "రెడ్ల ఘన చరిత్ర" పుస్తకం రూపంలో రేపటి తరాలకు అందించాలని ఉద్దేశంతో ప్రచురణ కోసం వైయస్సార్ కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం చెందిన వెన్నపూస అరవింద నాథ్ రెడ్డి సహృదయంతో ధన సహాయాన్ని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డికి సభ్యులు రాయలసీమ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కార్య దర్శి ఒంటెద్దు నాగేశ్వర్ రెడ్డికి అందజేయడం జరిగింది. రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తరపున రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి, అరవిందనాథ్ రెడ్డికి హృదయపూర్వక దన్యవాదములు తెలిపారు.

## ఘనంగా గజ పూజ



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ పులివెందుల మండలం పరిధిలోని మల్లికార్జునపురంలో గజపూజ కార్యక్రమాన్ని గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని పిల్లలు చెక్కభజన నేర్చుకొని నెల రోజుల తర్వాత గజపూజ కార్యక్రమాన్ని గురువులు కిషోర్, మస్తాన్ ఆధ్వర్యంలో ఘనంగాన్ని నిర్వహించారు. ముందుగా గణపతిపూజ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం చెక్కభజన నేర్చుకున్న పిల్లలు పెద్దలు చెక్కభజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ చెక్కభజన కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. దేవుని పాటలతో మొదలైన చెక్కభజన కార్యక్రమం సినిమా పాటల వరకు గురువుల పాడిన పాటలకు పిల్లలు స్టెప్పులు వేస్తూ అందరిని చెక్కభజన కార్యక్రమం ఆకట్టుకున్నాయి.

## మొహరం పండుగకు సుగవాసి ప్రసాద్‌బాబును ఆహ్వానించిన ఉత్సవ కమిటీ



చిన్నమండెం మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండం టౌన్‌లో బుధవారం 17:07:2024 జరుగు శ్రీ హజరత్ గంధపు పీరు వారి పీర్ల పండుగ కార్యక్రమాన్ని ఈసంవత్సరం కడప వాస్తవ్యులు షేక్ రియజుద్దీన్ నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఉత్సవ కమిటీ సభ్యులు రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబుని తన కార్యాలయంలో కలుసుకుని పీర్ల పండుగ కార్య క్రమానికి ప్రత్యేకంగా ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించినారు ఈ కార్యక్రమంలో గౌస్ సాబ్,సాదక్ అలి ఖాన్,ముషయద్ అలి ఖాన్, బాబ్జీ, సైఫుల్లా ఖాన్, వాజిద్ ఖాన్, హిదాయత్ ఖాన్, అబిద్, రహమత్ పాల్గొన్నారు.

## తాగునీటి పరీక్షలు చేస్తున్న ఆర్డబ్ల్యూఎస్ అధికారి



కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలంలో నిరంతరం ప్రజలు రాగి ప్యూరిఫైడ్ వాటర్‌ను, వాటి కేంద్రాలను సూక్ష్మనీటిపారుదల శాఖ మండల ఇంజనీర్, ఎస్ అల్లాబకాస్, ఎంపీడీవో, మండల విస్తరణ అధికారి, మినరల్ వాటర్ కేంద్రాలను పరిశీలించి నీటిని పరీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలో ఫ్లోరైడ్ శాతం, ఎంత ఉన్నదో పరీక్ష పరిక రాల ద్వారా పరీక్షించి మినరల్ వాటర్ ప్లాంట్ పెట్టిన వారికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ, 15 రోజులకు ఒకసారి ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. చుట్టుపక్కల పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. నీటిని పరీక్షించినప్పుడు నూటి కి పైగా స్వచ్ఛమైన నీటిశాతం ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కోటేశ్వరరావు,ఈవోపీఆర్డిమురారి, పంచాయతీకార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

## కోతులతో బెంబేలు



తొండూరు మేజర్ న్యూస్ తొండూరు మండల పరిధిలోని మల్లెల, అగడూరు, తొండూరు గ్రామంలో కొంతకాలంగా కోతులు యథేచ్ఛగా తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానిక గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామంలోని చిన్న పిల్లలు పెద్దవాళ్ళు బయటికి రావాలంటేనే భయంగా ఉందని తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## వరుణ దేవుడా కరుణించు

### రైతు ఆవేదన

తొండూరు మేజర్ న్యూస్ వానకాలం ప్రారంభమై నెలరోజులు పూర్తయినా రైతులు మేఘాల వైపు చూడడం తప్పడం లేదు. ఇప్పటి వరకు భారీ వర్షాలు కురవ పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వానకాలం ఆరంభంలో వర్షాలు అరకొర పదున్నుతో రైతులు పంటల సాగు మొదలుపెట్టారు. ఆ తర్వాత క్రమంగా వర్షాలు ముఖం చాటేశాయి. దీంతో ఆశించిన స్థాయిలో వర్షం రాలేదు. మండలం అంతటా ఇప్పటి వరకు 20 శాతం మాత్రమే పంటలు వేశారు. విత్తనాలు విత్తుకునేందుకు మరోవారం రోజులు గడువు ఉంది. వర్షం వస్తుందో రాదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# రాజ్యాంగ హత్యా దినం ప్రకటించడం హాస్యాస్పదం

దొంగే..దొంగ దొంగ అని గావుకేకలు పెట్టినట్లుందని ఎద్దేవా

ఎమెర్జెన్సీని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు సమర్థించింది

గత పదేళ్లుగా మోడీ ప్రభుత్వంలో అప్రకటిత ఎమర్జెన్సీ

డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ జూన్ 25ను రాజ్యాంగ హత్యా దినంగా మోడీ ప్రభుత్వం గెజెట్ లో ప్రకటించడం హాస్యాస్పదమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ వైఖరి చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని, దొంగే.. దొంగ దొంగ అని గావుకేకలు పెట్టినట్లుందని ఎద్దేవా చేశారు. బయట నుండి, అంతర్గత, దేశ బధ్రత, సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వానికి ప్రమాదం పొంచి ఉన్నప్పుడు ఎమర్జెన్సీ విధించవచ్చని రాజ్యాంగంలోని ఆర్టికల్ 352లో స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు. 1962లో చైనా దురాక్రమణ, 1975లో పాకిస్తాన్ తో యుద్ధం నైపథ్యంలో ఆర్టికల్ 352 ప్రకారం ఎమర్జెన్సీ విధించి, పరిస్థితులు చక్కబడ్డాక ఎత్తివేయడం జరిగిందన్నారు. రాజకీయ, సామాజిక అశాంతి, అంతర్గత అలజడి కారణంగా 1975 జూన్ 25న రాష్ట్రపతి ఫకృద్దీన్ అలీ అహ్మద్ దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించారన్నారు. అదే ఏడాది జులై 4న దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎమెర్జెన్సీని సమర్థించినట్లు తులసిరెడ్డి వివరించారు. 1977, మార్చి 21న ఎమెర్జెన్సీని ఎత్తివేసి ప్రజాస్వామ్య బద్దంగా ఇందిరమ్మ అధికార మార్పిడి చేశారన్నారు. గత పదేళ్లుగా నరేంద్ర మోడీ ప్రభుత్వంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతుందన్నారు. ఐటి, ఈడీ, సిబిఐ, ఎన్ఐఏ, ఎలక్షన్ కమిషన్, మీడియా లను తన గుప్పెట్లో పెట్టుకుని బిజెపి ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీ, రాజ్యాంగ వ్యతిరేకంగా అమలు చేస్తోందని మండిపడ్డారు. జనవరి 1 వ తేదీ నుండి డిసెంబరు 31 వరకు ప్రతి రోజు రాజ్యాంగ హత్యా గావించబడుతుందన్నారు. ఆ ప్రకారం మోడీ పాలనలో ప్రతి రోజును రాజకీయ హత్యా దినంగా ప్రకటించాల్సి వస్తుందని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. జూన్ 25ను రాజకీయ హత్యా దినంగా ప్రకటించడం ద్వారా బిజెపి ప్రభుత్వం సెల్ఫ్ గోల్ కొట్టుకున్నదని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు.

# పదవులు వాళ్లకి... పరేషాన్ వీళ్ళకా...

మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేస్తున్నారు.

**ఇలాగైతే అధినేతకు ఫిర్యాదు చేస్తాం,,**

రాజంపేట నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలకే పనులు చేయొద్దని అధికారులు ఆదేశిస్తున్న తీరుపై తెలుగు తమ్ముళ్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అధినేతకు ఫిర్యాదు చేస్తామని తాము ఇన్నాళ్లు అనేక కష్టాలు పడి ఇప్పుడు తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక ప్రశాంతంగా బతుకుదాం అనుకుంటే, ఇప్పుడు కూడా వైసిపి వాళ్ళ లాగే టిడిపి లో కొందరు వ్యక్తులు టిడిపి కార్యకర్తలకు పనులు చేయొద్దు అని చెప్పడం ఎంతవరకు సబబని, పార్టీ ఎవరి దగ్గర పని చేయమంటే నికార్సైన తెలుగుదేశం కార్యకర్తలుగా తాము పని చేస్తామని, అంతేగాని ఇలా స్వార్ధ ప్రయోజనాల కోసం కార్యకర్తల మనోభావాలను దెబ్బతీయ వద్దని, ఇప్పటికైనా రాజంపేటలో పార్టీ పటిష్టతకు పాటుపడాలని, అలా కాకుండా తమ వారికే పనులు చేయండి, తమ దగ్గరకు రాని వారికి పనులు చేయొద్దు అని చెప్పితే కార్యకర్తలు ఎదురు తిరిగితే ఏ నాయకుడు నిలబడలేరని పలువురి హెచ్చరిస్తున్నారు. అధికారులు కూడా తమ చదువుకున్న చదువును పక్కనపెట్టి ఫలానా నాయకుడు తమకు ఫలానా నాయకుని అనుచరులకు పనులు చేయొద్దని చెప్పారని నిస్సిగ్గుగా తెలుగు తమ్ముళ్లకే తెలియజేస్తున్నారంటే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మరి అధినేత ఆదేశాల ప్రకారం పార్టీ పటిష్టతకు రాజంపేటలో నాయకులు పనిచేస్తారా లేక ఓడిపోయిన తమకేమీ బాధ లేదు ఎలాగైనా పెత్తనం చేయడమే లక్ష్యమని తెలుగు తమ్ముళ్ళ ను లక్ష్యంగా చేసుకొని పెత్తనం చేసేందుకు ముందుకు వెళ్తారో వేచి చూడాలి.

# ఉమ్మడి జిల్లాల సాఫ్ట్ బాల్ క్రీడాకారుల ఎంపిక

## కడప, అన్నమయ్య జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారులు

## వచ్చేనెల పుత్తూరులో అంతర జిల్లాల సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్



రాయచోటి, మేజర్‌న్యూస్ : కడప,అన్నమయ్య ఉమ్మడి జిల్లాల సాఫ్ట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక రాయచోటి పట్టణంలోని మాసాపేటలోని సుగవాసి రాజరామ్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వాహకులు జగదీశ్వరయ్య, మనోహర్ రెడ్డి, రవీంద్ర రాజులు నిర్వహించారు. ఈ ఎంపికలో పులివెందుల, జమ్ములమడుగు, ప్రొద్దుటూరు, రైల్వేకోడూరు, బొమ్మవరం పుల్లంపేట, సుండుపల్లె మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. సీనియర్ బాలికల విభాగంలో ప్రమీల, గంగశిరీష, ఈశ్వరమ్మ, సాయి కుమారి, అమృత, వీరనారాయణమ్మ, బేబి, ప్రణతి కుమారి, షాహీరూన్, గంగాదేవి, మదురిమప్రయతి, మధులత, విజయ, షాహీన, అనూష, సల్మాలు ఎంపికయ్యారు. అదే విధంగా స్టాండ్ బైలో జాస్మీన్, భవన, సన్నీ, వైశాలిలు నిలిచారు. అలాగే సీనియర్ పురుషుల విభాగంలో శివ, రామాంజనేయులు, ఆంజనేయులు, అభిలాష్, సాయి కుమార్, నవీన్, షాబుద్దీన్, రోహిత్, గురుతేజ, రంజిత్ కుమార్, మల్లికార్జున, వెంకటగిరి, బద్రీనాధ్, నియాజ్, ఆసిప్, రాజశేఖర్లు ఎంపికయ్యారు. అదే విధంగా స్టాండ్ బైలో వెంకట వంశీ, వెంకట నరసింహా, రాఘవ, ప్రణవ్ మహేష్ లు నిలిచారు. ఈ ఉమ్మడి జిల్లాల్లో ఎంపిక అయిన క్రీడాకారులు వచ్చే నెల 10, 11,12 తేదీల్లో పుత్తూరులో జరిగే అంతర్ జిల్లాల సాఫ్ట్ బాల్ చాంపియన్ షిప్ లో పాల్గొంటారు. అంతర్ జిల్లాల సాఫ్ట్ బాల్ చాంపియన్ షిప్ లో రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సిఈవో ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామసుబ్బారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ జేసునాధ రెడ్డి, మెంబర్ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుదేలైన రియల్ ఎస్టేట్ వ్యాపారము

## భిన్న కథనాలు వినిపిస్తున్న వ్యాపారులు



ప్రొద్దుటూరు క్రైమ్, మేజర్‌న్యూస్ : కొన్నినెలలుగా ప్రొదు టూరు, పరిసర ప్రాంతాల్లో రియలెస్టేట్ వ్యాపారం కుదేలైంది. పెట్టిన పెట్టుబడులకు నోచుకోక డీలపతం దగా, బ్రోకర్లు మాత్రం ఇసుక అందుతుండబోతుందని తిరిగి వ్యాపారం పుంజుకుంటుందని ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. మూడు నాలుగు సంవత్స రాలుగా స్థలాలు రోజురోజుకు ధరలు పెరిగి ఈమధ్య కాలం తారస్థాయికి చేరాయి. వెంచర్లు జోరు పెరుగుతుండంతో పొలాల యజ మానులు కూడా రియల్టర్లకు తగ్గట్టుగానే పోలాల ధరలను విపరీతంగా పెంచడంతో రహదారి వెంట వున్న స్థలం సెంటు 10నుండి15లక్షలు ఉండగా లోపల ఐదు లక్షలు దాక ఉంటుండంతో సామాన్య మధ్యతరగతి వారికి ఈ స్థలాల ఊహే భయంగొలిపే పరిస్థితి నెలకొంది. దీంతో డబ్బు వున్న వాళ్లకే పరిమితం కావ దంతో పేదవాడి బ్రతుకు బాడిగింటికే పరిమితమైంది. ఈస్థలాలు డబ్బున్న వాళ్లచుట్టే తిరిగి అగి పోవడంతో పాటు ఈప్రభుత్వంలో రియలెస్టేటు పరిస్థితి ఎలావుంటుదో అన్న ఆలోచన మొలకేతుతుండంతో కొనుగోళ్లు ఆగిపోయినట్లు తెలుస్తోంది. కానీ వ్యాపారవర్గాలు మాత్రం మళ్లీ పుంజుకుంటుందని చెప్పు కొస్తున్నారు. కొన్ని సంవ్సరాలుగా క్రికెట్ బెట్టింగులు అధికమయ్యాయి. కొత్తప్రభుత్వాల రాకపోకలపై లక్షల్లో పందాలు కాయడంతో రియల్టర్లు కూడా ఇబ్బందులను ఎదురుకోడంతో ఆర్థికమాంద్యం నెలకొందని తెలుస్తోంది.గత కొన్నినెలలుగా స్థలాల వ్యాపారం ఢీల పడిందని, ఐతే తొందర లోనే పుంజు కుంటుందని స్థలాల వ్యాపారి మార్చెంటైన బాబా వ్యక్తం చేశారు. పాత కొత్త ప్రభుత్వాల మధ్యకాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం గందరగోళంగానే ఉంటుందని దీనికితోడు ఇసుక దొరకడం కష్టమై ఇప్పుడు కొత్తె ఇసుక విదా నం రావడంతో తిరిగి తొందరలోనే వ్యాపారం పుంజుకుం టుందని రామకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మామిడి పంటపై సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



రామాపురం మేజర్ న్యూస్: మామిడి పంటల దిగుబడికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానవన శాఖ అధికారి నాగమణి అన్నారు మండలం లోని సుద్దమల్ల , నల్లగుట్టపల్లి గ్రామాల రైతుల కు మామిడి పంటలో కాయల కోత తర్వాత ఆచరించవలసిన సస్యరక్షణ మరియు సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లా డుతూ మామిడిలో కాయలు కోసినప్పటి నుండి తగు జాగ్రత్త లను పాటించి నట్లైతే నాణ్యతతో కూడిన మంచి దిగుబడులు పొంద వచ్చని రైతులకు సూచించారు. కాయలు కోసిన తర్వాత 15–20 రోజులు చెట్లకు విశ్రాంతి నిచ్చిన తర్వాత కొమ్మ కత్తిరింపులు చేపట్టాలని సూచంచారు. గుబురుగా పెరిగిన చెట్లలో సూర్య రష్మి , గాలి లోపలికి ప్రసరించెల తలపైన కొమ్మలను, తూర్పు పడమర దిక్కులలో ఉన్న కొమ్మలను, ఎండుపుల్ల , చీడ పీడలు ఆశించిన కొమ్మలు, తొడిమ కొమ్మలను, ఎండి పోయిన పూత కాడ లను కత్తిరించి తొలగించాలని తెలిపారు. కత్తిరింపులు చేసిన వెంటనే కోసిన కొమ్మ భాగానికి చెట్టు పూర్తిగా తడిచేల 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని వివరించారు. తొలకరి వర్షాలు పడగానే వాలుకు అడ్డంగా దున్నాలి. జులైలో పచ్చిరొట్ట పైర్లయిన జనుము, జీలుగా, పెసర, అలసంద, ఉలవలు, పిల్లిపెసర లాంటి పంటలు వేసి పూత దశలో కలియ దున్నలని సూచించారు. జింక్, బోరాన్ ధాతువుల లోపాలను నివా రించ దానికి 5 గ్రాముల జింక్ సల్ఫేట్, 2 గ్రాముల బోరాన్ లీటరు నీటికి లేదా ఫార్ములా–4 పొడిని లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి 15 రోజుల వ్యవధిలో 2–3 సార్లు పిచికారి చేయాలని వివరించారు. ప్రతి మామిడి రైతు డ్రిప్ పద్దతిని పాటించలన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సిబ్బంది ప్రవీణ్ కుమార్ రెడ్డి, లక్ష్మి దేవి రైతులు పాల్గొన్నారు.

# చిలమకూరులో ఉచిత వైద్య శిబిరం

యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : పేదలకు ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తూ వారి హాస్పిటల్ ఉపయోగించే అన్ని పరీక్షలను ప్రజలకు చేస్తూ హాస్పిటల్ ఉన్నతికి ప్రజల సేవ చేసుకోవటం కొరకు చాలావరకు వివిధ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడమే కాకుండా ఆరోగ్యపరమైన సూచనలు సలహాలు ఇస్తూ ప్రజలను ఆరోగ్య పట్ల చైతన్యవంతులు చేయడమే ముఖ్య ఉద్దేశంతో శిబిరాలు ఏర్పాటు చేస్తుంటారు. అలానే ఆదివారం మండలంలోని చిలమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రొద్దుటూరుకు చెందిన హెూలీస్టిక్ హాస్పిటల్ చెందిన గుండెకు సంబంధించిన డాక్టర్ నవీద్ అహ్మద్ తో ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. చిలమకూరు చుట్టుపక్కల గ్రామాల వాళ్లు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ నవీన్ కుమార్కోరారు. ఇందుకు ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ సహకరించాలని వారు చెప్పుకొచ్చారు.

# రక్తదానం చేయండి నిండు ప్రాణాన్ని కాపాడండి

## మేఐహెల్ప్‌యు ఫౌండేషన్



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : రక్తదానం చేసి నిండు ప్రాణాన్ని కాపాడాలని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణరావు అన్నారు శనివారం జమ్మలమడుగు క్యాంబెల్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న కే. గురుదేవి అనే మహిళ కి రక్తం తక్కువగా ఉండటంతో ఒ- నెగటివ్ రక్తం అత్యఅవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే.లక్ష్మణ్ రావు ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి..మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు అంజన్ కుమార్ చేత ఒ-నెగటివ్ రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు ,ఫౌండేషన్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, సాయికిరణ్, వెంకటేష్, సందీప్, పాములేటీ తదితరులు పాల్గొన్నారు.రక్త దాత అయినటువంటి కే.అంజన్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా దాతలు ఉంటే ఈ 8297253484, 9182244150, 7997265096. నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు.

# అనకాపల్లి జిల్లా పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ నాయుడు కు వినతి పత్రం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ అనకాపల్లి జిల్లా పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ నాయుడు కడప జిల్లా పర్యటనలోని భాగంగా ఏపీఎంసి ఏ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల్లో విజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గత ప్రభుత్వంలో ఎదుర్కొన్న సమస్యలు వివరించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు కోల్పోయినటువంటి 23% హైక్ శాలరీ, ఇయర్లీ ఇంక్రిమెంట్ పాలసీ మరియు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినటువంటి సర్వీసు రెగ్యులర్ అంశాల మీద వివరించారు. మన సమస్యలన్నీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ నాయుడు మనకు జరిగినటువంటి అన్యాయాన్ని తక్షణమే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత ఆరోగ్య శాఖ మంత్రివర్యులకు, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తప్పకుండా తీసుకెళ్తానని నా వంతుగా కేంద్ర ప్రభుత్వంలో కూడా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులకు కూడా మీకు సంబంధించినటువంటి ప్రతి ఒక గైడ్లైన్స్ ను తప్పకుండా అమలయ్యే విధంగా చర్యలు తీసుకునే విధంగా సిఫారసు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంసి ఏ రాష్ట్ర కార్యదర్శి బిరు సందీప్ కుమార్ జిల్లాలోని సిహెచ్‌ఓలు పాల్గొన్నారు.

# కేంద్ర విశ్వకర్మ యోజన పథకమును అన్నికులవృత్తులవారు సద్వినియోగ పరచుకోవాలి

## అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వము వివిధ రకాల చేతి వృత్తులను ప్రోత్సాహించుటకు ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం 17-9-2023 వ తేదీన ప్రారంబించటం జరిగినది. ఇందులకు సంబంధించి దిగువ తెలిపిన 18 రకాల చేతి వృత్తుల వారికి కులం తో సంబంధం లేకుండా ఈ పథకం నందు నమోదు చేసుకొన వచ్చును. ఈ నమోదు గ్రామ సచివాలయం నందు మరియు గ్రామ స్థాయి లో సిఎస్‌సి కేంద్రాల లో ఉచితంగా నమోదు చేసుకొన వచ్చునని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఏపిమోడల్ విద్యార్థి త్రిపుల్ ఐఐఐటికి ఎంపిక



లక్కిరెడ్డిపల్లె, మేజర్‌న్యూస్ : సంవత్సరం మార్చిలో జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరిక్షల్లో ఏపిడోడల్ స్కూల్ విద్యార్థి సయ్యద్ మహ్మద్ అక్రమ్ అనే విద్యార్థి 600-578 మార్కులు సాదించి త్రిపుల్ ఐఐఐటికి ఎంపిక అయినట్లు ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశం కర్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013లో ఏపి మోడల్ స్కూల్ ప్రారంబించారని అప్పటి నుంచి 2024 వంకు మోడల్ నుంచి 15 మంది విద్యార్థులు ఎపికయారని కొంత మంది విద్యార్థులు వివద కంపినీలల్లో ఉద్యోగాలు చేసుకుంటున్నారని ఆయన తెలియజేశారు. ఈ ఏడాది 2014-25 సంవత్సరంలో ముగ్గరు విద్యార్థులు మోడల్ స్కూల్ నుంచి ఎంపిక అయ్యారని ఆయన తెలిపారు. త్రిపుల్ ఐఐఐటికి ఎంపికైన మహ్మద్ ఆక్రంను వైఎస్ ప్రిన్సిపల్ నాగయ్య,నిత్యపూజయ్య, సుధాకర్, రాజ్ కుమార్ సుజాత,శ్రీకళ, విజయకుమారి,జమ్రూద్ బేగం. పుమీయాబాటూన్, భారతి, ప్రసాద రసూల్, పిడి సోమశేఖర్నాయక్, దేవరాజు అరుణకుమారి, సురేష్ అభినందించారు.

# కేరళ జట్టు సున్న... ఆంధ్ర జట్టు 11 స్కోర్‌తో విజయం

## బెస్ట్ ప్లేయర్గా శ్రీవిద్య

## శ్రీవిద్య కు మేమెంటో అందజేసిన నేషనల్ హాకీ ఎంపైర్ బి.సుధాకర్




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందులలో జరుగుతున్న జూనియర్ బాలురు, బాలికల సౌత్ జోన్ నేషనల్ ఛాంపియన్షిప్ 24హాకీ విభాగంలో శనివారం జరిగిన ఆంధ్రప్రదేశ్, కేరళ చెట్లు తలపడగా ఆంధ్రప్రదేశ్ బాలికలు కేరళ బాలికలపై 11 స్కోర్ తో ఘనవిజయాన్ని సాధించారు. కేరళ జట్టు 0 తో సరిపెట్టుకొని వెన్ను తిరిగారు. దీంతో కేరళ జట్టును ఆంధ్ర జట్టు దుమ్ము రేపింది. అనంతరం రెండో మ్యాచ్ బాలుర మ్యాచ్ కర్ణాటక, తెలంగాణ జట్లు తలపడ్డాయి. ఆంధ్రప్రదేశ్, కేరళ మధ్య జరిగిన హెూరా హెూరి మ్యాచ్ లో ఆంధ్రప్రదేశ్ విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్లో విజయం సాధించిన బెస్ట్ ప్లేయర్ గా శ్రీవిద్య ను ఎంపిక చేసి కడప జిల్లా ఉమెన్ హాకీ మాజీ సెక్రటరీ, నేషనల్ హాకీ ఎంపైర్ బి సుధాకర్, జిల్లా సెక్రటరీ శేఖర్ ల చేతులమీదుగా మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ 60 సంవత్సరాలుగా పులివెందులలో హాకీ అంటే ఒక స్థానంలో ఉందని ఆయన అన్నారు. ఈనాడు నేషనల్ లెవెల్లో ఈనాడు నేషనల్ లెవెల్లో ఆంధ్ర జట్టు దూసుకుపోవుతుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ హాకీ క్రీడను ముందుకు తీసుకు వెళ్లేందుకు నాయకుల సహకారం ఎంతో ఉందన్నారు.

## ఆహా ఏమి రుచి.. తినరా మైమరచి..

# నోరూరిస్తున్న కాంచర కాయలు



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: సమయము సందర్భము రావడంతో కాంచరకాయలు మార్కెట్లోకి వచ్చేశాయి. కాంచరకాయలను చూస్తే ప్రతి ఒక్కరికి నోరూరిస్తుంది. వాటిని ఇట్టే తినేయాలనిపిస్తుంది. బిపి షుగర్ థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కాంచన కాయలు దివ్య ఔషధంలా పనిచేసాయని వైద్యులు చెబుతున్నారు. ఇవి రాయలసీమ ప్రాంతంలో మాత్రమే లభిస్తాయి. జూన్ జూలై ఆగస్టు ఈ మూడు నెలలు మాత్రమే కాంచరకాయల ఉత్పత్తి ఉంటుంది. వీటికి ప్రత్యేకించి సాగు అంటూ ఉండదు. పంట చేల పైన పొలం గట్ల పైన వీటి ఉత్పత్తి ఉంటుంది. తొలకరి చినుకులతో ఉత్పత్తి ప్రారంభమవుతుంది. కాస్త వగరు చేదు ఉన్నా ఆరగించడానికి అద్భుతంగా ఉంటాయి. కూరగాయలలో నిత్యం మనం ఉపయోగించే కాకరకాయతో పోలి ఉంటాయి. అయితే వాటికంటే చిన్నవిగా ఉండడంతో చిన్న కాకరకాయలు అని కూడా వీటిని పిలుస్తారు. ఒకప్పుడు విరివిగా లభ్యమయ్యే కాంచర కాయలు నేడు వాటి ఉత్పత్తి చాలావరకు తగ్గింది. వీటిని అనంతపురం జిల్లా నుంచి కొనుగోలు చేసి క్రయవిక్రయాలు సాగిస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. వీటి ధర కిలో రూ. 180ల నుంచి రూ. 200ల వరకు ఉంది. వీటిని ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉండడంతో తమకు రవాణా చార్జీలు కలిసొస్తాయని వ్యాపారులు చెబుతున్నారు. రవాణా చార్జీలు అధికంగా ఉండడంతో వాటి ధర కాస్త పెంచితే కానీ తమకు గిట్టుబాటు కావని వ్యాపారులు తెలిపారు. ఏది ఏమైనా ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న కాంచరకాయలు నోరురిస్తున్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# ప్రజల భవిష్యత్తు కోసం పోరాటమే మా లక్ష్యం

## అబ్దుల్ ఖదీర్ సోయోబి నిజామి




కడప సిటి, మేజర్‌న్యూస్: భారత ప్రజల రాజ్యాంగ హక్కులు, వెనుకబడిన ప్రజల భవిష్యత్తు కోసం పోరాటం చేయడమే తమ లక్ష్యమని ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్ సోయోబి నిజామి అన్నారు శనివారం నగరంలోని హుజురా మసీదులో ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది దీనికి ముఖ్య అతిథి గా ఆయన హాజరై మాట్లాడారు రాజ్యాంగ హక్కుల పరిరక్షణే ధ్యేయమని చెప్పారు. అట్టడుగు ప్రజల హక్కుల కోసం పోరాటం చేయటమే మా అజెండా అన్నారు. భారత ప్రజల మధ్య ఐక్యమత్యాన్ని పెంపొందించడం వారి ఆశయాలను అనుగుణంగా రాజ్యాంగం ద్వారా శాసనాల ద్వారా మనకు రావాల్సిన హక్కుల కోసం మన ప్రజల ఐక్యత కోసం పోరాటం చేయడం ప్రధాన కర్తవమని ఆయన అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ ఆలోచించి ఐక్యత భావంతో ముందుకు వెళ్లాలని ఎక్కడ అన్యాయం జరిగితే వెంటనే ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన అన్నారు నూతనంగా ఎన్నిక కాబోతున్న ఎన్నికైన నాయకులు కష్టపడి ప్రజలను చైతన్య పరిచేందుకు ముందుకెళ్లాలని సూచించారు ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఇచ్చే ప్రతి నిర్ణయాన్ని కట్టుబడి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మిల్లీ కౌన్సిల్ 51 మందితో జిల్లా నూతన కమిటీ ఎన్నికోవడం జరిగిందని చెప్పారు అధ్యక్షులుగా హిధాయతుల్లా, ప్రధాన కార్యదర్శిగా ఇషాక్ అలీ, సహాయ కార్యదర్శిగా అన్సర్ అలీ ఖాన్,ట్రెజరర్ గా మహమ్మద్ బహుదిన్. గౌరవ సలహాదారులుగా మౌలానా వలివుల్లా, బాకవి ఉన్నారు. ఈ సమావేశంలో అడ్వకేట్ సెమీవుల్లా ఖాన్ జెన్స్ మజార్ అలీ ఖాన్, సిటీ షామీర్ అమీన్ అధినేత నయీమ్ ఆప్ కి ఆవాస్ రాష్ట్ర కార్యదర్శి మక్బూల్ భాష, సంఘ సేవకులు మౌలాలి, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కడప, అన్నమయ్య జిల్లాల తెలుగునాడు వైద్యఉద్యోగుల సంఘం కార్యవర్గ ఎన్నిక

కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్ : నేడు తెలుగునాడు కడప, అన్నమయ్య జిల్లాల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం కోసం రెండు జిల్లాల వైద్య ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర తెలుగునాడు వైద్య ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు ముడియాల శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలి పారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర తెలుగునాడు వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి (జనరల్ సెక్రటరీ) శ్రీనివాసాచార్యులు, రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ భానుమూర్తి ఈ కార్య క్రమంలో పాల్గొంటారని శ్రీనివాస రెడ్డి తెలిపారు. కావున కడప, అన్నమయ్య జిల్లాల నుండి వైద్య ఉద్యోగులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మీటింగ్ నందు వైద్య ఉద్యోగులు ఎదుర్కొనే ముఖ్యమైన సమస్య లు అయిన కాంట్రాక్టు ఉద్యోగులరెగ్యులరైజేషన్, ఫీల్డ్ లెవెల్ ఉద్యోగులకు బీమా రద్దు చేయడం, రీడిప్లాయిమెంట్ 143/32 జీఓ రద్దు చేయాలనే విష యాలు చర్చించడం, మొదటి ఏయన్‌యం, సచివాలయం ఏయన్‌యం, సెకం డ్ ఏయన్‌యం సమస్యలు యాప్‌లు తగ్గించాలి అనే విషయాలు, జీతాల హెచ్చు, తగ్గు విషయాలు, 11వ పిఆర్‌సి లోటుపాట్లు, డిఏలు, 12వ పిఆర్‌సి ఇచ్చేముందు మధ్యాంతర భృతి, 143జీ ఓవలన వైద్య ఉద్యోగులకు జరిగే నష్టాలు మొదలైన విషయాలు రాష్ట్ర కార్యవర్గం అనుమతితో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. తదనంతరం కడప, అన్నమయ్య జిల్లాల కార్యవర్గము ను ఎన్నుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మీటింగ్ కడప ప్రెస్‌క్లబ్ జిల్లా వ్రా ఆఫీస్ ఎదురుగా ఉన్న మీటింగ్ హాలులో ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుతుందన్నారు.

## అవినీతికి పాల్పడుతు కార్మికుల పైన దాడులు చేస్తున్న వారిని సస్పెండ్ చేసి అరెస్టు చేయాలి




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:మున్సిపల్ ఆఫీసులో అవినీతికి పాల్పడుతూ, కార్మికుల పైన దాడులు చేస్తున్న ప్రశాంత్‌ను, ప్రసాద్‌ను సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శని వారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పై అధికారులు, క్రింది స్థాయి ఉద్యోగులను అడ్డం పెట్టుకొని డబ్బులు వసూ లు చేస్తూ అవినీతి పాల్పడుతున్నారని తెలిపారు. కార్మికులకు రావలసినటు వంటి పిఎఫ్ చేపిస్తానని చెప్పి ప్రశాంత్ డబ్బులు వసూలు చేయడం జరు గుతుందని, అలాగే పిఎఫ్‌లో పేర్లు తప్పులు ఉన్న ఆ తప్పులు సవరించి కమిష నర్‌తో ఫైల్ తయారు చేయించి, తాను పిఎఫ్ ఆఫీస్ దగ్గర వెళ్లి చేపించుకోని వస్తానని దానికి కూడా అధనంగా డబ్బులు ఇవ్వమని కార్మికులను వేధిస్తున్నా డని విమర్శించారు. ఈ మధ్యకాలంలో డ్రైవర్లకు 24 వేల వేతనాలు సిఐటి యు పోరాట ఫలితంగా పెరిగితే వాటి జీతాలు చేసే దానికి కొరకు 2000 రూపాయలు డ్రైవర్ల దగ్గర వసూలు చేయడం దుర్మార్గం కాదా కమిషనర్ ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఈ విషయాలన్నీ తమకు సంబంధించిన యూనియన్ నాయకులు కమిషనర్‌కు తెలిపిన పట్టిం చుకోవడం లేదన్నారు. పైగా అవినీతి అధికారులను దగ్గరికి తీస్తున్నారు అంటే కమిషనర్ ఆలోచన కిందిస్థాయి ఉద్యోగులతో అక్రమ వసుళ్లకు తెరలేపారని అర్థమవుతుందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధి అవినీతి జరగకుండా అధికారు లకు సూచనలు చేస్తున్నారని తెలిపారు. అలాగే కార్మికులు చాలామంది ఉన్నారు కదా ఎందుకు శానిటేషన్ పనులు సరిగా జరగడం లేదని, ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించగా అధికారులు కొంతమంది కార్మికులు డిప్యూటేషన్ మీద మేస్త్రిలుగా ఎల్ఆర్పిలుగా, మున్సిపల్ స్టాప్‌లో విధులు నిర్వహిస్తున్నారని చెప్పడం జరిగిందని, అందుకుగాను ఎమ్మెల్యే వారిని యధావిధిగా ఏ సెక్షన్ లో పేర్లు ఉంటే ఆ సెక్షన్ లోనే పనులు చేయాలని వర్షాకాలం వస్తుంది విషా జ్వరాలు వస్తాయని, వాటిని నిలువరించేదానికి అందరిని వెంటనే విధులకు పంపించాలని కమిషనర్‌కి తెలపాలని, కానీ కమిషనర్ కిందిస్థాయి అధికారు లకు వారిని విధులకు పంపించమని చెప్పితే సానిటరీ ఇన్‌స్పెక్టర్లు వాళ్లను విధులకు పంపించకుండా వారి చుట్టూ తిప్పుకుంటూ విధులకు పంపించడం లేదని, కార్మికులకు పని భారం పడుతుంది అని కమిషనరును అడిగినందుకు కార్మిక నాయకుల పై దాడి చేస్తున్నారు. మీరు ఎన్ని దాడులు చేసినా అవినీతి ని అంతం చేసే వరకు సిఐటియుగా నిద్రపోమని అవినీతిపరులను హెచ్చరిం చారు. కార్మిక నాయకులపై దాడి చేసిన వారిని సస్పెండ్ చేసి అరెస్ట్ చేసే వరకు సోమవారం నుంచి మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతా మని సిఐటియుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబయ్య, శీను, శివ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# కనుమరుగైన చేతిపంపులు

### కనిపించని చేదురు బావులు - చేతిపంపులను ఊడదీసి బోరు మోటార్లను బిగింపు

### బోర్లకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రజలు - పూర్వపు ఆచారాలే ఆరోగ్యానికి బలం

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: ప్రస్తుత కాలం మనషులు కాలానికి అనుగు ణంగా జనం మారుతూ వచ్చారు. అదేవిధంగా గత తరానికి ముందు ఉన్నట్టు వంటి అన్ని తీపి గుర్తులు ఇప్పటికే కనుమరుగయ్యాయి. మిగిలిన కొద్దిపాటి తీపి గుర్తులు కూడా రాబోయే తరం వరకు కనుమరుగవడంలో ఆశ్చర్యం లేదు. మన తాతల, తండ్రుల కాలంలో గ్రామీణ, పల్లె ప్రాంతాలలో ఎక్కడ చూసినా చేతిపంపులు పుష్కలంగా ఉండేవి. అదేవిధంగా అక్కడక్కడ చేదురు బావులు కూడా కనిపించేవి. కానీ ప్రస్తుత తరానికి వచ్చేసరికి చేదురు బావులతోపాటు చేతిపంపులు (బోరింగులు) కూడా కనుమరుగయ్యాయి. గతంలో ఉన్న చేతులు బావులను ప్రజలు పూర్తిగా పూడ్చి వేశారు. అదే విధంగా చేతిపంపులు కూడా కనిపించకుండా పోయాయి. కొన్ని చోట్ల మాత్రం చేతిపంపులను ఊడదీసి బోరు మోటార్లను బిగించారు. మరికొన్ని ప్రాంతాలలో చేతిపంపులు పూర్తిగా వాడుకోక పూర్తిగా తుక్కుపట్టి శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో బయట నుంచి అప్పట్లో లాగా నీటిని మోసుకొని రావాల్సిన అవసరం లేకుండా పోయిం ది. ప్రస్తుతం ఎక్కడైనా ఏ ప్రాంతంలోనైనా చేదురుబావులు, చేతి పంపులు కనిపిస్తే ఫోటోలకు ఫోజులిస్తూ అలనాటి తీపి గుర్తులుగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఆనాటి చేదురు బావులు, చేతి పంపులతో తెచ్చుకున్న నీరు తాగిన వారంతా ఆరోగ్యంగానే ఉండేవారు. టెక్నా లజీ పెరిగిపోతుండడంతో దానికి తోడుగా ప్రజలు కూడా దినదినానికి అభివృద్ధి చెందుతూ మారుతూ వచ్చారు. ప్రస్తుత కాలంలో చాలా కొరకు ఇంటింటికి బోర్లను వేయించుకుంటున్నారు. దీంతో బయట నుంచి అప్పట్లో లాగా నీటిని మోసుకొని రావాల్సిన అవసరం లేకుండా పోయినది. ఏదిఏమైనప్పటికీ ఆనాటి చేదురుబావులు, చేతి పంపులతో తెచ్చుకున్న నీరు తాగిన వారంతా ఆరోగ్యం గానే ఉండేవారు. ప్రస్తుతం బోరు నీటితో ఫిల్టర్ చేసుకొని నీరు తాగటం అల వాటు చేసుకున్న వారంతా చాలామంది రోగాల బారిన పడుతూనే ఉన్నారు.



అందరూ ఆ రోజులే బాగున్నాయి, ఆ కాలపు తిండే బాగుండేది. ఆ కాళ్లకు నీ రు బాగుండేదని మాటల్లో చెప్పుకోవడం తప్ప చేతల్లో ఆదరించేవారు కరు వయ్యారని చెప్పుకోవాలి.

## ఘనంగా అమర్నాథ్ రెడ్డి 37వ వర్ధంతి వేడుకలు



కలికిరి మేజర్ న్యూస్: నల్లారి అమర్నాథ్ రెడ్డి 37వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. శనివారం కలికిరి మార్కెట్ యార్డ్ ఆవరణంలో పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత నేత నల్లారి అమర్నాథ్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాయల్పాడు నియోజక వర్గానికి స్వర్గీయ మాజీ మంత్రి నల్లారి అమర్నాధరెడ్డి సేవలు ఆదర్శనీయమని, నియోజకవర్గం నుండి 1962లో తొలిసారిగా ఇండిపెం డెంట్ ఎమ్మెల్లేగా పోటీ చేసి విజయం సాధించారని అన్నారు. ఆ క్రమంలోనే 1972,1978,1985లలో కూడా అదే నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలుపొంది నాలుగు సార్లు శాసనసభ సభ్యులుగా ఎన్నికయ్యారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రులు మర్రిచెన్నారెడ్డి,అంజయ్య, భవనం వెంకట్రామిరెడ్డి హయాంలో మంత్రిగా, ఎమ్మెల్లేగా తన రాజకీయ ప్రయాణం కోన సాగించారని అన్నారు. పీలేరు నియోజకవర్గ స్థాయిలో టీడీపీ బిజెపి, జనసేన శ్రేణుల ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. అనంతరం కలికిరి రైతు మార్కెట్ యార్డ్ లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, నల్లారి చంద్రకుమార్ రెడ్డి,మండలాధ్యక్షుడు నిజాముద్దీన్, రవి యాదవ్, రాజంపేట పార్లమెంట్ కూరభ అధ్యక్షుడు జనార్ధన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి రహంతుల్లా, మాజీ జెడ్పిటిసి మాలతి, మర్రి కుంటపల్లి సర్పంచ్ రెడ్డి రామ్, మున్వర్ భాష, ఆగస్తీ స్వర్ , వర్మ, బిజెపి,జనసేన, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి



కలికిరి మేజర్‌న్యూస్: కలికిరి పంచాయతీ కార్మి కుల సమస్యలను పరిష్క రించాలని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి విన తి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కు మార్ రెడ్డికి అభినందనలు తెలిపి పుష్పగుచ్చమిచ్చి శాలువతో సన్మానించడం జరిగింది. అనంతరం కార్మికుల సమస్యల పరిష్కరించాలని గత ప్రభుత్వం ఎలాంటి సమస్యలు పరిష్కరించలేదని మా యొక్క సమస్యలను కార్మిక శాఖ మంత్రితో మాట్లాడి పరిష్కరించాలని కోరగా, అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ అసెంబ్లీకి వెళ్ళినప్పుడు సంబంధిత మంత్రితో మాట్లాడి నా వంతు కృషి చేసి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

మొదటిపేజీ తరువాయి

లోపాలను సరిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదే శించారన్నారు, వర్షాకాలం వచ్చింది అని వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రజలు చాలా ఇబ్బందులు పడతారని, వెంటనే ఈ సమస్యను పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు, అధికారులు కూడా వెంటనే చర్యలు చేపట్టడం చాలా ఆనందంగా వుంది అని ఆయన తెలిపారు, రానున్న కాలంలో కమలాపురం నగర పంచాయతీ మోడల్ పంచాయతీగా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు, కమలాపురం నగర పంచా యతీలో అభివృద్ధి జరగకపోవడానికి కారణం గత పాలకులు నిర్లక్ష్యమేనని ఆయన అన్నారు, గతంలో కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి కమలాపురంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కోట్ల రూపాయలు నిధులు తెప్పించి కమలాపురంను అభివృద్ధి చేశారూ, అదే బాటలో ఆయన కుమారుడు ఎమ్మెల్యేగా కమలాపురం అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు, ఈ కార్యక్రమములో జిల్లా బీసీ వైస్ ప్రెసి డెంట్ శంకర్ యాదవ్, కాపు నాయకులు దాది రామయ్య, పల్లె రామ సుబ్బా రెడ్డి, శేషారెడ్డి, ఎల్లారెడ్డి, రమణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామిరెడ్డి, సుబ్బిరెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకంతో అధిక లాభాలు

### కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప రూరల్ మేజర్‌న్యూస్: గొర్రెల పెంపకం ద్వారా అధిక లాభాలు పొందవచ్చుని కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి అన్నారు. శనివారం నగర శివార్లలో ఉన్న జ్యోతి కెమికల్స్ సరోజినీ నగర్ లో ఓర్ల గంగాధర్ యాదవ్ ఏర్పాటు చేసిన డిడిఆర్ ఫార్మ్‌ను మాధవి రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గొర్రెల పెంపకం అభివృద్ధి చెంది మంచి లాభాలు గడించాలని ఆకాంక్షించారు ఫాంలు నగర పరిధిలో ఇలాంటి ఫారంలు స్థాపించడం ఎంతో శుభ పరిణామమని అన్నారు.అనంతరం డిడిఆర్ ఫారం అధినేత గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ దాదాపు ఐదు సంవత్సరాలుగా ఈ ఫార్మ్ ను పెట్టాలని అనుకోవడం జరిగిందని ఆ కోరిక నేటికి ఫలించినట్లు తెలిపారు. ఈ ఫార్మ్‌ను ఎంఎల్ఎ మాధవి రెడ్డితో ప్రారంభిచడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఇంకా నాలాంటి వారు ఇలాగే ఫార్మ్ పెట్టి అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలకృష్ణ యాదవ్, సుబ్బరాయుడు యాదవ్, నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్‌గా ఆకుల నరేంద్ర

### నూతన కమిటీకి అభినందనలు

### టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి



కమలాపురం మేజర్‌న్యూస్: పెద్దచెప్పలి గ్రామంలో వెలసిన అతి పురాతనమైన శివ చెన్నకేశవ స్వామి ఆలయ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి హాజరయ్యారు, ఆలయ అధ్యక్షునిగా ఆకుల నరేంద్ర ఎన్నిక అయ్యారు, నూతన కమిటీ సభ్యులుగా మరో ఎనిమిది మందిని నియమితులయ్యారు, ముందుగా ఆలయ ఈవో జగన్మోహన్ రెడ్డి ఆలయ నూతన చైర్మన్ ఆకుల నరేంద్ర మరియు కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు, పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ పురాతనమైన శివాలయా అభివృద్ధికి అన్ని విధాల తోడ్పాటు సేవలు అందించాలన్నారు, గతంలో ఈ ఆలయం శిథిలావస్థలో ఉండేదని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక ఈ ఆలయ అభివృద్ధి కోసం అధిక శాతం నిధులు తెప్పించి ఈ ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నడిపించామన్నారు, ప్రస్తుతం గాలిగోపురం శిథిలవస్థ్లో ఉందని దాన్ని కూడా పున నిర్మాణం చేపడతామన్నారు, అందుకు ప్రభుత్వం నుంచి గాని మరియు దాతల సహకారం తీసుకొని ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు, అతి పురాతమైన ఈ ఆలయం అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు, అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తమ భవిష్యత్ కార్యాచరణను వివరించారు, ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు, రాబోయే రోజుల్లో ఆలయానికి ఓ ప్రత్యేక స్థానం తీసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు రాఘవ రెడ్డి, వాసుదేవ రెడ్డి, నాగిరెడ్డి, కడప పార్లమెంట్ టిడిపి ముస్లిం అధ్యక్షుడు ఖాదర్ బాషా, కంకర సుబ్బారెడ్డి, దివాకర్ రెడ్డి, స్థానిక నాయకులు ప్రభాకర్ రెడ్డి, తోట వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ సుధాకర్, రఫీ, నరసింహులు, హనీఫ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలే ముఖ్యం బత్యాల చెంగల్ రాయుడు



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు మండలం రాఘవరాజపురం గ్రామ పంచాయతీలోని రాజీవ్ ఎస్టీ కాలనీలో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ బత్యాల చంగల్ రాయుడు శనివారం నాడు పర్యటించి గ్రామస్తులు మా గ్రామానికి వచ్చే మెటల్ రోడ్డు చాలా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి దారుణంగా తయారైందని దానివల్ల మెయిన్ రోడ్ కు రాను పోను చాలా ఇబ్బందిగా ఉందని ఆ రోడ్డు సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగా బత్యాల గ్రామస్తులు అడిగిన వెంటనే మెటల్ రోడ్డు సమస్యకు స్పందించి పై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మెటల్ రోడ్డు పనిని మొదలుపెట్టారు.. నియోజకవర్గంలో ఏ గ్రామంలో సమస్యలైనా ఉంటే నా దృష్టికి తీసుకొస్తే అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మధుసూదన్ రెడ్డి, కస్తూరి సుధాకర్, జోగినేని మల్లికార్జున, నాగార్జున ఇంకా పలువురు పార్టీ నేతలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో తన భూమి ఎక్కించలని రైతు ఆవేదన

### అధికారులు చుట్టూ తిరుగుతున్నా కాలయాపన చేస్తున్నారన్న రైతు



కమలాపురం, మేజర్‌న్యూస్ : మా పూర్వీకుల నుంచి ఇప్పటివరకు మేమే సాగు చేసుకుంటున్న భూమిని మాకు తెలియకుండా ఆన్‌లైన్ నుంచి తొలగించారని రైతు పుత్తా సుబ్బారెడ్డి అన్నారు, శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతనముగా విడుదల చేసిన పట్టాదారు పాసుబుక్కుల్లో సర్వే నెం.153 లో యం 0–70 సెంట్ల భూమి మా పూర్వీకులు నుంచి మేమే సాగు చేసుకుంటున్నామని ఇప్పటికీ ఆ భూమి మా స్వాధీనంలోనే ఉందని ఎలాంటి సమాచారం లేకుండా రెవెన్యూ అధికారులు మా పేరు పైన భూమిని ఆన్‌లైన్ నుంచి తొలగించడం శోచనీయమని ఆయన వాపోయారు, రీ సర్వే పేరుతో రైతులను అన్ని రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు, ఈ విషయంపై మండల రెవిన్యూ అధికారుల చుట్టూ పలుమార్లు తిరిగినా అధికారులు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు, మండల రెవిన్యూ అధికారులను ఆన్‌లైన్‌లో తన పొలం ఎక్కించకపోవడంపై ప్రశ్నించగా రీసర్వే పెట్టుకోవాలని ఉచిత సలహాలు ఇవ్వడం శోచనీయమన్నారు, రీసర్వే కొరకు సంబంధింత అధికారులను సంప్రదించగా రీ సర్వే ఆన్‌లైన్ పనిచేయలేదని చెప్పడం జరిగిందన్నారు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తన పొలం పట్టాదారు పాసుబుక్కులో ఎక్కించాలని కోరారు.

## బ్రహ్మ సాగర్‌లో అడుగంటిన జలం



మైదుకూరు, మేజర్‌న్యూస్ : దువ్వూరు మండలం చల్లబసాయ పల్లె గ్రామం వద్ద ఉన్న బ్రహ్మసాగర్ ఎస్సార్ 1లో నీరు అడుగంటింది. జలాశయంలో ప్రస్తుతం అట్టడుగునా నీరు ఉంది. జులై నెల రెండు వారాలు పూర్తయిన ఫుటికీ వర్షాల జాడ కనిపించడం లేదని రైతులు చెప్పున్నారు. దీంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవు తోంది. రిజర్వాయర్‌లో నీరు అందుబాటులో ఉంటే పంటలు సాగు చేసుకో వచ్చని ఏడాది ఆరుతడి పంటలకే పరిమితం కావలసి వస్తుందని రైతులు వాపోతున్నారు.

# తక్కువ ధరలకే పత్తి విక్రయాలు

### రాయచూరు, బళ్లారి ప్రాంతాలకు తరలింపు

### గత ఏడాది పంట సాగులో నష్టాలు

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం సరైన ధరలు లేకపోవడంతో ఇళ్లల్లో నిల్వ ఉంచుకున్న పత్తి దిగుబడులను రైతులు అమ్మకాలు సాగిస్తున్నారు.పాత పత్తి దిగుబడులు తక్కువ ధరకే విక్రయించాల్సి వస్తోంది రోజులు గడిచే కొద్ది పత్తి తెలుపుతనం తగ్గిపోతుంది. ధరలు రావని ప్రస్తుతంపత్తి విక్రయాలు ఎక్కు వగా జరుగుతున్నాయి వ్యాపారస్తులు కర్ణాటక రాష్ట్రంలోని పత్తి మిల్లులు ఉన్న బళ్లారి, రాయచూరు పట్టణాలకు తరలిస్తున్నారు.గతంలో రాజుపాళెం మండలంలో సాగవుతున్న పత్తి పంట జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచేది.సాదా నేలలు,నల్ల రేగడి పొలాల్లో పత్తి పంటను సాగు చేస్తారు. వర్షాలు లేనప్పుడు కాయ దశలో ఉన్న సమయంలో ఆ తర్వాత రెండుసార్లు నీటి తడులను అందిస్తారు. 2022లో క్వింటాల్ పత్తి ధర రూ11,500 నుంచి11,700 వేల వరకు ధర పలికింది.ప్రస్తుతం గత ఏడాది సాగు అయిన పత్తి దిగుబడుల ధరలు రూ.7,000 వేలు ఉండగా పాత పత్తి రూ6,500 వేల ధరపలుకుతోంది. గతంలో వచ్చిన ధరకు ప్రస్తుతం ఉన్న ధరలకు ఎక్కువ వ్యత్యాసం కనబడు తుంది. ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్ జూలై లేదా ఆగస్టు నెల మొదటి వారంలో ఈ పంట సాగు అవుతుంది. ఏటేటా ఈ పంట సాగులో రైతులకు నష్టాలు వస్తున్నాయి. పకృతి సహకరించక సకాలంలో వర్షాలు రాక పంట దిగుబడులు గణనీయంగా తగ్గిపోతున్నాయి. గతంలో ఈ పంట సాగులో ఎకరాకు 14 నుంచి 18 క్వింటాళ్ల వరకు రైతులు దిగుబడులు సాధించేవారు. మొక్కలను పత్తి వేరు చేసేందుకు ఎక్కువగా కూలీల ద్వారానే పని చేయాల్సి ఉంటుంది. గత కొన్నేళ్లుగా పత్తి పంటపై గులాబీ రంగు పురుగు (పింక్ బోల్వాన్) కాయ తొలుస్తుండడంతో విపరీతంగా పురుగుమందులు పిచికారి చేయాల్సి వస్తోంది. గత పదేళ్ల క్రితం రాజుపాళెం మండలంలో 8 నుంచి పదివేల ఎకరాల్లో ఈ పంట సాగు అయ్యేది.ఎక్కువగా మైలవరం కాలువ ఆయకట్టు కింద సాగు చేసేవారు క్రమేపీ ఈ పంట సాగు తగ్గిపోతూ వస్తోంది.గత ఏడాది వందల ఎకరాల్లోనే పంట సాగు పడిపోయింది. సేద్యం పనులు రసాయనిక ఎరువులు పురుగుమందులు పత్తి వేరు చేసేందుకు అయ్యే కూలీ ఖర్చులు ఎక్కువ అవుతుండడం వల్ల ఈ పంట సాగుపై రైతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ధరలు లేనప్పుడు పత్తి దిగుబడులను రైతులు ఇండ్లలోనే ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పంట సాగు పై ఆసక్తి ఉన్న కొంతమంది రైతులు ప్రస్తుతం అక్కడక్కడ పత్తి పంట సాగు చేసేందుకు విత్తనాలు నాటేందుకు సాళ్లు సిద్ధం చేసుకుని వర్షం కోసం ఎదురుచూస్తున్నారు.

సూర్య www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతున్న సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు, బద్వేలు రూరల్, బద్వేలు అర్బన్, గోపవరం, బి.కోడూరు.

సంప్రదించాల్సిన నెంబర్లు : 9177345622, 9491490468